# TELUGU COMMUNITY ASSOCIATION
# తెలుగు జనసంఘం

(Formerly Andhra Social & Cultural Organisation)
Established 1974. Charity Registration No: 1115907 Religious Worship No. 77711
Andhra Bhavan, 28 St Mary's Street, Preston, Lancashire, PR1 5LN, UK
Tel No. 01772 798512 www.venkateswara.co.uk info@venkateswara.co.uk


శ్రీరస్తు శుభమస్తు అవిఘ్నమస్తు

ఓం నమో శ్రీవేంకటేశ్వరాయనమః

## శ్రీ అలివేలు మంగా పద్మావతి సమేత శ్రీవేంకటేశ్వరస్వామి వార్ల కళ్యాణ మహోత్సవం:

స్వస్తి శ్రీ చాంద్రమాన శ్రీనందన నామ సంవత్సర వైశాఖ బహుళ సప్తమి అనగా ది 12-05-2012 వ తేదీ శనివారం ఉదయం 9.15 నిముషములకు శ్రీ అలివేలు మంగా , శ్రీ పద్మావతి సమేత శ్రీవేంకటేశ్వరస్వామి వారల దేవాలయం ప్రిష్టన్ నందు దివ్య కల్యాణం కనుల పండుగగా జరిపించుటకు పెద్దలు మరియు సర్వ సభ్య సమావేశంలో తీర్మానించిరి. కావున భక్తులు ఏవన్మంది విచ్చేసి తిలకించి తీర్థ ప్రసాదములు స్వీకరించి శ్రీ అలివేలు మంగా పద్మావతి సమేత శ్రీవేంకటేశ్వరస్వామి వార్ల కృపకు పాత్రులు కావలసిందిగా కోరుచున్నాము.

ఇట్లు

కార్యనిర్వాహకవర్గం

## శ్రీ హనుమజ్జయంతి

స్వస్తి శ్రీ చాంద్రమాన శ్రీనందన నామ సంవత్సర వైశాఖ బహుళ దశమి అనగా దివి 15-05-2012 మంగళవారం శ్రీ హనుమజ్జయంతి కారణంగా ఉదయం 6.30నిముషముల నుండి విశేషమైన సామూహిక సహస్ర నామార్చన తమలపాకుల పూజ, సింధూర అర్చన జరుపబడును. కావున భక్తులు విచ్చేసి శ్రీ ఆంజనేయస్వామి వారి పూజలు చేయించుకుని వారి కృపకు పాత్రులు కావలసినదిగా కోరుచున్నాము. ఇట్లు

కార్యనిర్వాహకవర్గం

## శ్రీవీరవెంకట సత్యన్నారాయణ స్వామి వారి వ్రతం

స్వస్తి శ్రీ చాంద్రమాన శ్రీనందన నామ సంవత్సర జేష్ట శుద్ధ పౌర్ణమి అనగా 4-6-2012 సోమవారము ఉదయం 9.35 నిముషములకు సామూహిక శ్రీ సత్యన్నారాయణ స్వామివారి వ్రతం జరిపించుటకు పెద్దలు మరియు సర్వ సభ్య సమావేశంలో తీర్మానించిరి. కావున భక్తులు ఏవన్మంది విచ్చేసి శ్రీ సత్యన్నారాయణ స్వామివారి వ్రతంలో పాల్గొని మరియు తిలకించి తీర్థ ప్రసాదములు స్వీకరించి శ్రీ సత్యన్నారాయణ స్వామివారి కృపకు పాత్రులు కావలసినదిగా కోరుచున్నాము. ఈ వ్రతానికి ప్రత్యేక రుసుము కేవలం 5 పౌండ్లు మాత్రమే అని మనవి చేస్తున్నాము. ఇట్లు

కార్యనిర్వాహకవర్గం

మన దేవాలయానికి క్రొత్త పూజారి గారు వచ్చినారు ఆయన పేరు గుడిమెల్ల నరసింహాఆచార్యులుగారు తెలుగుబడి యదావిదిగా శనివారము,ఆదివారము సాయంత్రం 4 గంటల నుండి 6 గంటల వరకు జరుపబడును

# TELUGU COMMUNITY ASSOCIATION
# తెలుగు జనసంఘం

(Formerly Andhra Social & Cultural Organisation)
Established 1974. Charity Registration No: 1115907 Religious Worship No. 77711
Andhra Bhavan, 28 St Mary's Street, Preston, Lancashire, PR1 5LN, UK
Tel No. 01772 798512 www.venkateswara.co.uk info@venkateswara.co.uk


తెలుగుబడి  గురించిగాని, వ్రతములవివారాలు గాని, పూజల గురించిగాని, పూజా సామాగ్రి గురించిగాని వివరాలకు పూజారి గారిని సంప్రదించవలెను  Tel.No. 01772 798512 or  07597021071

మన తెలుగు కమ్మ్యూనిటి అసోసి ఏషన్ మరియు మన దేవాలయం మీ అందరి సభ్యత్వ రుసుముతోనూ మరియూ మీ విరాళాల తోనూ నడుపుచున్నామని గుర్తు చేస్తూ సభ్యుల మెంబర్షిప్ ఈ సంవత్సరానిదీ కొందరు క్రిందటి సంవత్సరానిది కలిపి చెల్లించ వలసినదిగా మనవి చేస్తున్నాము .

ఇట్లు

కార్యనిర్వాహకవర్గం .